క్రీస్తుని ఎవరు సిలువ వేశారు

ఆశ్రయమైయున్న యేసయ్య నామమునకు మహిమ కలుగును గాక!

యేసును ఎవరు సిలువ వేశారు?

1. **ప్రధాన యాజకులు :**

యోహాను 18:12,13,14 అంతట సైనికులును సహస్రాధిపతియు, యూదుల బంట్రౌతులును యేసును పట్టుకొని ఆయనను బంధించి, **మొదట అన్న యొద్దకు ఆయనను తీసికొనిపోయిరి**. అతడు ఆ సంవత్సరము **ప్రధానయాజకుడైన కయపకు మామ**. కయప ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట ప్రయోజనకరమని యూదులకు ఆలోచన చెప్పినవాడు.

2. **అధికారులు:**

లూకా 24:20 మన ప్రధానయాజకులును **అధికారులును** ఆయనను ఏలాగు మరణశిక్షకు అప్పగించి, సిలువ వేయించిరో నీకు తెలియదా?

3. **పెద్దలును:**

మార్కు 15:1 ఉదయము కాగానే ప్రధానయాజకులును **పెద్దలును** శాస్త్రులును మహాసభ వారందరును కలిసి ఆలోచన చేసి, యేసును బంధించి తీసికొనిపోయి పిలాతునకు అప్పగించిరి.

4. **శాస్త్రులును: మార్కు 15:1** ఉదయము కాగానే ప్రధానయాజకులును పెద్దలును **శాస్త్రులును** మహాసభ వారందరును కలిసి ఆలోచన చేసి, యేసును బంధించి తీసికొనిపోయి పిలాతునకు అప్పగించిరి.

5. **మహాసభ వారందరును:**

మార్కు 15:1,12-14 ఉదయము కాగానే ప్రధానయాజకులును పెద్దలును శాస్త్రులును **మహాసభ (సన్ హెడ్రిస్) వారందరును** కలిసి ఆలోచన చేసి , యేసును బంధించి తీసికొనిపోయి పిలాతునకు అప్పగించిరి అందుకు పిలాతు అలాగైతే యూదుల రాజని మీరు చెప్పువాని నేనేమి చేయుదునని మరల వారి నడిగెను . వారు వానిని సిలువవేయుమని మరల కేకలువేసిరి. అందుకు పిలాతు ఎందుకు? అతడే చెడుకార్యము చేసెనని వారి నడుగగా **వారు వానిని సిలువ వేయుమని మరి ఎక్కువగా కేకలువేసిరి.**

6. **లోకాధికారులు:**

1 కొరింథీ 2:8 అది **లోకాధికారులలో** ఎవనికిని తెలియదు; అది వారికి తెలిసి యుండిన యెడల మహిమాస్వరూపియగు ప్రభువును సిలువ వేయకపోయియుందురు.

7. **దుష్టులు అక్రమకారులు:**

అ.కా. 2: 23 దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యద్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యీయనను మీరు **దుష్టులచేత (లేక అక్రమకారుల చేత)** సిలువ వేయించి చంపితిరి.

8. **అన్యజనులు:**

మత్తయి 20:19 ఆయనను అపహసించుటకును కొరడాలతో కొట్టుటకును సిలువవేయుటకును **అన్యజనులకు** ఆయనను అప్పగింతురు; మూడవ దినమున ఆయన మరల లేచును.

9. **పిలాతు:**

మార్కు 15:15 **పిలాతు జనసమూహమును సంతోషపెట్టుటకు మనస్సుగలవాడై** వారికి బరబ్బను విడుదలచేసి యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయ నప్పగించెను.

10. **అధిపతి యొక్క సైనికులు:**

మత్తయి 27:27,31 అప్పుడు **అధిపతి యొక్క సైనికులు యేసును అధికార మందిరములోనికి తీసికొనిపోయి,** ఆయన యొద్ద సైనికులనందరిని సమకూర్చిరి. ఆయనను అపహసించిన తరువాత ఆయన మీద నున్న ఆ అంగీని తీసివేసి ఆయన వస్త్రములాయనకు తొడిగించి సిలువ వేయుటకు ఆయనను తీసికొనిపోయిరి.

11. **బంట్రౌతులు:**

యోహాను 19:6 ప్రధానయాజకులును **బంట్రౌతులును** ఆయనను చూచి సిలువవేయుము సిలువవేయుము అని కేకలు వేయగా పిలాతు ఆయన యందు ఏ దోషమును నాకు కనబడలేదు. గనుక మీరే ఆయనను తీసికొనిపోయి సిలువవేయుడని వారితో చెప్పెను.

12. **యూదులు :**

యోహాను 19:14,15 ఆ దినము పస్కాను సిద్ధపరచు దినము; అప్పుడు ఉదయము ఆరు గంటలు కావచ్చెనుఅతడు . **ఇదిగో మీ రాజు అని యూదులతో చెప్పగా అందుకు వారు ఇతనిని సంహరించుము, సంహరించుము, సిలువవేయుము అని కేకలు వేసిరి.** పిలాతు మీ రాజును సిలువవేయుదునా? అని వారిని అడుగగా ప్రధానయాజకులు కైసరు తప్ప మాకు వేరొక రాజు లేడనిరి.

స్వజనులు : యోహాను 18:35 అందుకు పిలాతు నేను యూదుడనా యేమి? **నీ స్వజనమును ప్రధానయాజకులును నిన్ను నాకు అప్పగించిరి గదా**; నీవేమి చేసితివని అడుగగా

13. **ఇస్కరియోతు యూదా:**

లూకా 22:48 యేసు **యూదా, నీవు ముద్దు పెట్టుకొని మనుష్యకుమారుని అప్పగించుచున్నావా** ? అని వానితో అనగా

***14.* శిష్యులు:**

మత్తయి :26:21,56 వారు భోజనము చేయుచుండగా ఆయన మీలో ఒకడు నన్ను అప్పగించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. అయితే ప్రవక్తల లేఖనములు నెరవేరునట్లు ఇదంతయు జరిగెనని చెప్పెనుఅప్పుడు శిష్యులందరు ఆయనను విడిచి పారిపోయిరి .

***15.* పేతురు:**

మత్తయి 26: 73,74 కొంతసేపైన తరువాత **అక్కడ నిలిచియున్నవారు పేతురునొద్దకు వచ్చినిజమే, నీవును వారిలో ఒకడవే;** నీ పలుకు నిన్నుగూర్చి సాక్ష్య మిచ్చుచున్నదని అతనితో చెప్పిరి. అందుకు **అతడు ఆ మనుష్యుని నేనెరుగనని చెప్పి శపించుకొనుటకును ఒట్టుపెట్టుకొనుటకును మొదలు పెట్టెను.**

మత్తయి 26:35 పేతురాయనను చూచి నేను నీతో కూడ చావవలసివచ్చినను, **నిన్ను ఎరుగనని చెప్పననెను; అదే ప్రకారము శిష్యులందరు అనిరి.**

లూకా 22:61,62 అందుకు పేతురు ఓయీ, నీవు చెప్పినది నాకు తెలియదనెను. అతడింకను మాటలాడు చుండగా వెంటనే కోడి కూసెను. అప్పుడు ప్రభువు తిరిగి పేతురు వైపు చూచెను గనుక పేతురు నేడు కోడి కూయక మునుపు **నీవు ముమ్మారు నన్ను ఎరుగనందువని ప్రభువు తనతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొని**

***16.* తోమా :**

యోహాను 22:48 గనుక తక్కిన శిష్యులు మేము ప్రభువును చూచితిమని అతనితో చెప్పగా **అతడు నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను.**

***17.* పౌలు:**

1 కొరింథీ 15:9 ఏలయనగా నేను అపొస్తలులందరిలో తక్కువవాడను **దేవుని సంఘమును హింసించినందున అపొస్తలుడనబడుటకు యోగ్యుడనుకాను.**

గలతీ 2:20 **నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నా యందు జీవించుచున్నాడు.** నేనిప్పుడు శరీర మందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.

అపో.కా 26:15 **అప్పుడు నేను ప్రభువా, నీవు ఎవడవని అడుగగా ప్రభువు నేను నీవు హింసించుచున్న యేసును**

***18.* మనమంతా??????????????**

❖ **మనము దేనికి సిలువ వేయాలి:**

1. **శరీరేచ్ఛలకు సిలువ వేయాలి:**

గలతీ 5:24 క్రీస్తుయేసు సంబంధులు **శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువ వేసియున్నారు.**

2. **లోకమునకు సిలువ వేయాలి:**

గలతీ 6:14 అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువ యందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక; దాని వలన **నాకు లోకమును లోకమునకు నేనును సిలువ వేయబడియున్నాము.**

3. **ప్రాచీన స్వభావమునకు సిలువ వేయాలి:**

రోమా 6:6 ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాప శరీరము నిరర్థకమగునట్లు, **మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువ వేయబడెనని యెరుగుదుము.**

4. **అప్పుడే నేను క్రీస్తుతో కుడ సిలువ వేయబడియున్నాను:**

గలతీ 2:20 **నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను;** ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నా యందు జీవించుచున్నాడునేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి ., నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.

ముగింపు :

తమ విషయంలో దేవుని కుమారుని మరల సిలువ వేయుచు :

హెబ్రీ 6:5,6 దేవుని దివ్యవాక్యమును రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయినవారు, **తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువవేయుచు, బాహాటముగా ఆయనను అవమానపరచుచున్నారు.** గనుక మారుమనస్సు పొందునట్లు అట్టి వారిని మరల నూతనపరచుట అసాధ్యము.

❖ **క్రీస్తు దేనిని సిలువ వేశారు:**

కొలస్సి 2:13-15 మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతి పొందక యుండుట వలనను, మీరు మృతులై యుండగా , దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మన మీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి , దాని మీది చేవ్రాతను తుడిచివేసి , మనకు అడ్డము లేకుండ దానిని ఎత్తి వేసి మన అపరాధములనన్నిటిని క్షమించి , ఆయనతో కూడ మిమ్మును జీవింపచేసెను; ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి, సిలువ చేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను.

సాతానుడు క్రీస్తును సిలువ వేశానని సంబరపడ్డాడు. కాని బందీలుగా మనలను పట్టుకొని, మనలను మనం సాతానుకు పాపం చేసి అమ్ముకున్న ఋణ పత్రాన్ని క్రీస్తు సిలువకు మేకులతో కొట్టి దాని పైన ఉన్న చేవ్రాతను తుడిచి వేశారు. ఇప్పుడు పాపిగా నీ పైన ఉన్న అభియోగాలన్ని తుడుపు పెట్టబడ్డాయి. పాపి sudden గా క్రీస్తు రక్తం చేత పరిశుద్ధుగా మారిపోయాడు. ఇప్పుడు మనం ఆ స్థితిని కాపాడుకోవాలి.

క్రీస్తు వ్యభిచారంలో పట్టబడిన స్త్రీతో అమ్మా! ఇకను పాపము చేయకుము అన్నారు. మనం చేయాల్సింది అదే, పాపం చేయకుండ ఉండటమే పరిశుద్ధత. పాపం చేయకుండ ఉండాలి అంటే మనం వీలైనంత వరకు దేవుని సన్నిధిలో ఉండాలి. లేకుంటే దేవుని సన్నిధి మనతో రావాలి. "నా సన్నిధి నీతో కూడా వచ్చును". అని దేవుడు మోషేకు వాగ్దానం చేశారు. మోషే కూడా "నీ సన్నిధి మాతో కూడా రాని యెడల మమ్మును అక్కడికి తోడుకొని పోకుము" అని ప్రార్థించాడు.

❖ **క్రీస్తును మనం రెండవ సారి సిలువ వేయకూడదు:**

హెబ్రీ 6:5 దేవుని దివ్యవాక్యమును రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయినవారు, **తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువవేయుచు , బాహాటముగా ఆయనను అవమానపరచుచున్నారు.** గనుక మారుమనస్సు పొందునట్లు అట్టి వారిని మరల నూతనపరచుట అసాధ్యము.

క్రీస్తును సిలువ మరల వేయకూడదు అంటే మనం విస్తారంగా వాక్యం వినాలి. అంగీకరించాలి. పాటించాలి. అందుకు ప్రత్యేకమైన దినాలు, వ్రతదినాలు, ప్రతిష్ట దినాలు, ఉపవాస దినాలు శ్రేష్టం. అదే lent.

క్రీస్తును మరల సిలువ వేయకుండ ఉండేందుకు పరిశుద్ధాత్మ దేవుడు మనకు సహాయం దయచేయును గాక!

ఆమేన్ ...! ఆమేన్ ...! ఆమేన్ ...!